జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





సోమవారం, డిసెంబర్ 29, 2025 పేజీలు: 5


రెండేళ్ల కాలంలో..

# రాబందుల పాలన

- కెసిఆర్ హయంలో 70 టీఎంసీల ప్రాజెక్టుల నీళ్ల కొరకు కృషి
- ప్రజలు సంక్షేమ ఫలాలు అడుగుతే.. గుడ్లు పీకి గోటిలాడుతా
- పాలమూరు ప్రాజెక్టులపై సీఎం కక్ష కట్టిండు
- నాగర్ కర్నూల్ జిల్లా సర్పంచుల సన్మాన సభలో కేటీఆర్



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్
(28 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

రెండేళ్ల పాలనలో రైతుబంధు పాలనపై తెలంగాణ రాష్ట్రంలో రాబందుల పాలన కొనసాగుతుందని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సర్పంచుల సన్మాన ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఉయ్యాలవాడ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించగా వేలాది ప్రారంభించగాకార్యకర్తల పాల్గొన్నారు. కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అధికారుల కాళ్లపై పడుతున్నారని ఆయన అన్నారు. కెసిఆర్ హయంలో యూరియా కోసం ఇబ్బందులు లేకుండా నేరుగా రైతుల వద్దకే యూరియా బస్సులు వచ్చాయని ఈ సందరరేగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలవి కానీ అమలు కానీ ఆరు గ్యారెంటలు 420

- మిగతా 2లో..

# చదువుతోనే భవిష్యత్తు

- గిరిజన గురుకుల విద్యార్థినులతో భోజనం చేసిన ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- కష్టపడి చదివి బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని విద్యార్థినులకు ప్రేరణ ు సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలకు హామీ



మహబూబ్‌నగర్ డిసెంబర్ 28
( ప్రజా జ్యోతి బ్యూరో )

విద్య జీవితాన్ని మార్చే శక్తి అని, కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతూ తమ భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని విద్యార్థినులకు రాష్ట్ర ఎస్సి%-%ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా పర్యటనలో భాగంగా తిరుమల హిల్స్‌లోని గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు. డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థినులతో సమావేశమై వారితో సౌహార్దంగా మాట్లాడారు. బోధన, భోజనం, వసతి తదితర అంశాలపై సమస్యలు

- మిగతా 2లో..

వెటర్నరీ డాక్టర్ లేక

# అవస్థలు

ఆరోగ్యకరంగా చికిత్స లేక చనిపోతున్న మూగజీవాలు
హాస్పిటల్ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు



2 లో

సంఘటిత శక్తితో ముందుకు సాగితేనే

# అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్ డిసెంబర్ 28
( ప్రజాజ్యోతి బ్యూరో )

మాలల చైతన్య సమితి 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ నగరంలోని టి.ఎన్.జీఓ భవనం, తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి

- మిగతా 2లో..

నూతన సంవత్సరం సంబరాల్లో జాగ్రత్తలు

# తప్పనిసరి

- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి
- జిల్లావ్యాప్తంగా బందోబస్తు, పెట్రోలింగ్, డ్రంక్ డ్రైవ్ తనిఖీలు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 28 (
ప్రజా జ్యోతి బ్యూరో )

నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, కుటుంబ సభ్యులతో ఇంటివద్దే ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి పిలుపునిచ్చారు. పోలీసు

- మిగతా 2లో..



### రెండేళ్ల కాలంలో..

# రాబందుల పాలన

హామీలు ఇచ్చి ప్రజలకు మోసం చేసి అధికారంలో వచ్చారని తీవ్రంగా మడ్డిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రికి సంక్షేమ ఫలాలు అడిగితే మహాలక్ష్మి పథకం ఎక్కడ పోయిందని ప్రజలు ప్రశ్నిస్తే..? గుడ్లు పీకి గోటిలాడుతా.. కడుపులోని పేగులు తీసి మెడలో వేసుకుంటా .. రైతులకు ఏమో లాగుల తొండలు విడుస్తానని మాట్లాడం హాస్యాస్పదమన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులపై పూర్తి కాకుండా పగ పట్టిండు.. కాళేశ్వరం ప్రాజెక్టు పై కక్ష కట్టిందని కేటీఆర్ ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి 70 టీఎంసీల 5 ప్రాజెక్టులు కట్టిన ఘనత కేసిఆర్ కే దక్కిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 145 మెగావాట్ల మోటార్లను ఏర్పాటుచేసి, రోజుకి రెండు టీఎంసీల నీళ్లు తోడే పంపులను ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ దేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలుపుతూ అధైర్య పడకండి మీ వెంట గులాబీ శ్రేణులు ఉంటామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కెసిఆర్ పై విమర్శలు తప్ప పాలనపై సోయి లేదని ఆయన వ్యాఖ్యానించారు. సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి నాయకులు మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### వెటర్నరీ డాక్టర్ లేక

# అవస్థలు

**కొల్లాపూర్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి**

నార్లాపూర్ గ్రామంలో పశువులు గొర్రెలు మేకలు అనారోగ్యాలతో ఉన్నాయి చూయించుకోవడానికి డాక్టర్ లేక రైతులు ఇబ్బందులు వెటర్నరీ డాక్టర్ లేక మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు డాక్టర్లు నియమించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఎందుకంటే రైతులు కాచుకునే ఆవులు గేదెలు మేకలు గొర్రెలు ఇలా చెప్పుకుంటూ పోతే మూగజీవాలు చాలా ఉన్నాయి కాబట్టి అవి ఆరోగ్యపరంగా చికిత్స లేక చనిపోతున్న సందర్భాలు చాలా ఉన్నాయి కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని నార్లాపూర్ గ్రామంలో వెటర్నరీ డాక్టర్ ను నియమించాలని గ్రామ ప్రజల తరఫున తెలంగాణ మాదిగ




దండోరా తరపున జూపల్లి కృష్ణారావుకి విజ్ఞప్తి కేవలం కాంపౌండర్ ఉదయం వచ్చి తాళం తీసి మధ్యాహ్నం వెళ్ళిపోతున్నాడు ఇక్కడ హాస్పిటలును పట్టించుకునే నాధుడే కరువయ్యాడు కాబట్టి ఈ విషయంపై మంత్రిగారు స్పందించి నార్లాపూర్ గ్రామానికి వెటర్నరీ డాక్టర్ను నియమించాలని గ్రామ ప్రజలు అతను 24 అవర్స్ సేవలందించేలా తీసుకోవాలని మంత్రికి మరొక్కసారి నార్లాపూర్ గ్రామ ప్రజలు తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు.

# చదువుతోనే భవిష్యత్తు

ఉన్నాయా అని ఆరాతీశారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి గురుకులాలు, కళాశాలల్లో సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళు ...న్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ భత్యాలు పెంపు, మెను అమలు వంటి అంశాలపై నివేదిక సమర్పించగా, ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించి అనుకూల నిర?యాలు తీసుకువచ్చినట్లు వివరించారు.తరగతి గదులే భవిష్యత్తును తీర్చిదిద్దే వేదికలు అని పేర్కొంటూ, "ప్రశ్నించే ధైర్యం ఉన్నచోటే పరిష్కారం పుడుతుంది" అన్న అంబేద్కర్ సందేశాన్ని విద్యార్థినులకు స్మరింపజేశారు. విద్యకు అపారమైన ప్రాధాన్యం ఉందని, కలలు కనడం మాత్రమే కాదు ు వాటిని సాకారం చేసే దిశగా శ్రమించాలన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చూపిన దిశలో లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో చదివి ఉన్నతాధికారులుగా ఎదిగిన పలువురిని ఆయన ఉదాహరణగా ప్రస్తావించారు. చాకలి ఐలమ్మ, ఝాన్సీ లక్ష్మీబాయి, ఇందిరా గాంధీ, సావిత్రిబాయి పూలే వంటి మహనీయ మహిళల జీవితాలు స్ఫూర్తిదాయకమని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ వాసంతి పిళ్లై మాట్లాడుతూ ు విద్యార్థినుల సర్వతోముఖాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గత సంవత్సరం 98 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. బ్యాంకింగ్, కానిస్టేబుల్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నామని వివరించారు.

**విద్యార్థినులతో కలిసి భోజనం**

సమావేశం అనంతరం చైర్మన్ బక్కి వెంకటయ్య విద్యార్థినులతో కలిసి భోజనం చేసి వారి ఆనందంలో భాగమయ్యారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో నవీన్, డీఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి సుదర్శన్, ఆర్సి ఓ కళ్యాణి, డిపిఆర్ ఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఘన్సీరాం, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వాసంతి పిళ్లై చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు అధికారులను శాలువాతో సత్కరించారు.

### నూతన సంవత్సరం సంబరాల్లో జాగ్రత్తలు

# తప్పనిసరి

సూచనలు, నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. డిసెంబర్ 31 రాత్రి మరియు నూతన సంవత్సరం వేడుకల దృష్ట్యా జిల్లావ్యాప్తంగా పటిష్ఠ పోలీస్ బందోబస్తు, నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడతాయని చెప్పారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ బైపాస్ రహదారి వెంబడి రాత్రంతా పెట్రోలింగ్ సాగుతుందని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, స్టంట్స్, త్రిబుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు ఎవరూ పాల్పడరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్య సూచనలు : డిసెంబర్ 31 రాత్రి ఆర్గనైజ్డ్ ఈవెంట్లకు పోలీసు అనుమతి లేదు, వేడుకలను ఇళ్లలోనే కుటుంబంతో జరుపుకోండి, పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు, మైనర్లకు వాహనాలు ఇవ్వకండి, టపాసులు, డీజేలు నిషేధం, మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, అతివేగం వద్దు, రహదారులు బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించరాదు, బైక్ రేసింగ్, స్టంట్స్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించడం, శబ్ద కాలుష్యం వంటి చర్యలపై కఠిన చర్యలు, నిషేధిత డ్రగ్స్, గంజాయి విక్రయం లేదా వినియోగంపై కేసులు, మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలి, మైనర్లకు విక్రయం నిషేధం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు, ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరి. న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో సైబర్ మోసాలకు అవకాశం ఉన్నందున అపరిచితులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా నంబర్లు, పిన్ నంబర్లు ఇవ్వవద్దని ఎస్పీ హెచ్చరించారు. తెలియని లింకులు, సందేశాలు ఓపెన్ చేయకూడదని, ఫార్వర్డ్ చేయకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీస్ అధికారులను లేదా డయల్ 100కు ఫోన్ చేసి పోలీస్ సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ జానకి ఐపీఎస్ ప్రజలను కోరారు.

### సంఘటిత శక్తితో ముందుకు సాగితేనే

# అభివృద్ధి సాధ్యం

పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మాలల చైతన్య సమితి గత పదేళ్లుగా సమాజ హితం కోసం నిర్విరామంగా చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. విద్య, ఉపాధి, రాజకీయాలు, ఆర్థిక మరియు సామాజిక రంగాల్లో మాలలు మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తూ, ప్రస్తుతం ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను సైతం భర్తీ చేశామని గుర్తు చేశారు. మన పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే హితవు పలికారు. సిగరెట్, గుట్కా, పాన్ మసాలా వంటి దుర్వ్యసనాల కారణంగా యువత జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన అలవాట్లకు యువత ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చదువే భవిష్యత్తుకు పునాది అని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత అద్భుతాలు సృష్టించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, విద్యతో పాటు స్వయం ఉపాధి మార్గాల్లోనూ యువత నిలదొక్కుకోవాలని సూచించారు. సంఘటిత శక్తితో ముందుకు సాగితే అభివృద్ధి తప్పనిసరిగా సాధ్యమవుతుందని, ఐక్యతే నిజమైన బలమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమాజంలో ఉన్న వెనుకబాటుతనాన్ని తొలగించి సమాన అవకాశాలు పొందేందుకు మాలలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉచిత విద్య , నాణ్యమైన వైద్యం పేద ప్రజలకు అందించేందుకు అందరం కలిసి కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మాల చైతన్య సమితి సభ్యులకు ఎమ్మెల్యే తినిపించారు. ఈ కార్యక్రమంలో మాలె కేశవులు, పత్తి యాదయ్య బి రామకృష్ణ పంబా వెంకటస్వామి , ఎం సుధాకర్, దాసరి శ్రీనివాసులు, ఏం రాములు, గజ్జల చెన్నయ్య, కావలి చెన్నయ్య, తిరుపతయ్య, పెరుమళ్ళ గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ బలోపేతానికి కీలక భేటీ

**ఆల్ మేవ రాష్ట్ర నాయకులతో సంజీవ్ ముదిరాజ్ సమావేశం**

**- సామాజిక సమన్వయం దిశగా చర్చలు :**
**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ నివాసంలో జిల్లా, రాష్ట్ర స్థాయి ఆల్ మేవ సంస్థ నాయకులతో మర్యాదపూర్వకంగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ మేవ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సయ్యద్ అబ్దుల్ వహిస్యా ఖాద్రి, జిల్లా నాయకులు మహమ్మద్ నిజాముద్దీన్, మహమ్మద్ నయీమ్, మహమ్మద్ మహిమూద్, ముంతాజ్ అలీలు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం, సామాజిక ఐక్యత, సమన్వయ బలోపేతంపై ఈ సమావేశంలో విస్తృత చర్చలు జరిగాయి. పార్టీ పటిష్ఠతకు, క్షేత్ర స్థాయి కార్యకర్తల సమిష్టి కృషి అవసరమనే దృష్ట్యా భవిష్యత్ కార్యాచరణపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌కు ఘనంగా సన్మానం నిర్వహించగా, ఆయనను ఆల్ మేవ్ నాయకులు అభినందించారు. సమావేశం సానుకూల వాతావరణంలో సాగి, పరస్పర సహకారంతో ముందుకు వెళ్దామని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.



### అక్రమంగా ఇసుకను

### తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 28:జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా టిప్పర్లను పట్టివేత ఇటిక్యాల ఎస్ఐ కె.రవి సమాచారమేరకు ఇటిక్యాల పోలీస్ వారు కర్నూల్ నుండి గద్వాల్ వైపు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లు ఏపీ 39 యూజీ 5598,డ్రైవర్ శివ కుమార్ ఏపీ 39 యూజెడ్ 0236 నరసింహ డ్రైవర్ ను ఇటిక్యాల పోలీసులు ఇటిక్యాల స్టేజి దగ్గర పట్టుకుని వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొల్లాపూర్ డిసెంబర్ 28 ప్రజాజ్యోతి**

పెంట్లవెల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ర్యాలీగా కొత్త బస్టాండ్ దగ్గరికి వచ్చి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారుకాంగ్రెస్ పార్టీ 181వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మదగం నరసింహ యాదవ్ మాట్లాడుతూ.1885 డిసెంబర్ 28న స్థాపించినటువంటి కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసి 49 సంవత్సరాలు దేశంలో అధికారంలో ఉన్నటువంటి ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు ఆంగ్లేయులను తరిమి కొట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే గాక ఆంధ్ర పాలకులచే తీవ్ర అన్యాయానికి గురైనటువంటి తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయినటువంటి తెలంగాణ రాష్ట్రం ఇచ్చినటువంటి ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అరకొర సంక్షేమ పథకాలు అందించినా అవి కేవలం బిఆర్ఎస్ పార్టీ వారికే అందించారన్నారు కానీ నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సన్న బియ్యం ఉచిత విద్యుత్ రాజీవ్ ఆరోగ్యశ్రీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలు కుల మతాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి చేరుతున్నాయన్నారు గత ప్రభుత్వ హయాంలో సక్రమంగా నిధులు రాక గ్రామపంచాయతీలో సర్పంచులు సొంతంగా ఖర్చులు పెట్టి పెట్టిన డబ్బులు తిరిగి రాక ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు నేటి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో



సీఎం రేవంత్ రెడ్డి పెద్ద గ్రామపంచాయతీలకు 10 లక్షల రూపాయలు చిన్న గ్రామ పంచాయతీలకు ఐదు లక్షల రూపాయలు కేటాయించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని చెప్పడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.మొన్న జరిగినటువంటి సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో తర్వాత ఏఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థులను గెలిపించుకొని మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# వేదనకు అండగా ఎస్సి ఎస్టీ కమిషన్





**- వేముల ఘటన బాధిత కుటుంబానికి రూ. 3.47 లక్షల చెక్కు అందజేత**

**- కుటుంబానికి గృహసౌకర్యం, ఉద్యోగం మరియు పూర్తి న్యాయం కోసం చర్యలు : బక్కి వెంకటయ్య హామీ**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల గ్రామంలో ఈ నెల 17న అత్యాచారానికి గురై మరణించిన దళిత యువతి ప్రవళిక కుటుంబాన్నిఆది వారం రాష్ట్ర ఎస్సి%-%ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. బాధిత కుటుంబానికి కమిషన్ అండగా ఉంటుందని హామీ ఇస్తూ, ప్రభుత్వ తరఫున రూ.3,47,000 పరిహార చెక్కును అందజేశారు. మొత్తం రూ.4,12,000 పరిహారంలో మొదటిగా రూ.3,47,000 విడుదల చేసినట్లు, మిగిలిన రూ.65,000ను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి త్వరగా చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి సంఘటన వివరాలు ఆరాతీశారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. చిన్న ఇంటిలో నివసిస్తున్న కుటుంబానికి ప్రభుత్వ భూమి కేటాయింపు, జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సూచించారు. కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన స్పష్టం చేశారు.ఆర్%ఆ%బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పి జానకి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నవీన్, డీఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి సుదర్శన్, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహణ.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్ గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సాధన నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణ పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తూ వచ్చిందని అన్నారు సామాజిక న్యాయం సమానత్వమే కాంగ్రెస్ పార్టీ విధానమని వారు పేర్కొన్నారు 140 సంవత్సరాలు సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశయాలకు కోసం నిలిచిందని భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ కట్టుబడి పని చేస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఉప సర్పంచ్ బాలపీరు వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపి ఎస్ రవీందర్ రెడ్డి నక్క విష్ణు ఎస్ వెంకటయ్య కావలి మహేష్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మహాత్మా పేరును తొలగించడం తగదు

**-మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్**

**-మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ ఆందోళన**

**-ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరే ప్రజల నమ్మకం**

**-పథకం యథాతథంగా కొనసాగించాలని డిమాండ్**



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహాత్మా పేరును తొలగించడం తగదు అని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. ఆది వారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి నూతన పథకాన్ని ప్రవేశపెట్టడం సమంజసం కాదని జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. మహాత్మా గాంధీ పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అశోక్ టాకీస్ చౌరస్తా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.

## యువత క్రీడల వైపు ఆకర్షితులు అవ్వాలి

**-ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి**

**-విజేతలకి బహుమతి అందజేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**




**నాగర్ కర్నూల్: డిసెంబర్ 28ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ చివరి రోజు ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.గత వారం రోజులుగా జరుగుతున్న అల్ ఇండియా లెవెల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ఆదివారం %�ణశీర్రీ్ఏ జజ% మరియు చెన్నై మధ్య జరిగిన మ్యాచ్ లో విజయం సాధించిన %�ణశీర్రీ్ఏ జజ% టీం కి 5,55,555,రన్నర్ అప్ సాధించిన %వీ=జజ% చెన్నై టీంకు రూ.3,33,333 కే.శే. పుట్టపాగ మహేంద్రనాథ్ మనవడు,మనవరాలు రాఘవ,డాక్టర్ లక్ష్మి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల వైపు మరింతగా ఆకర్షితులవ్వాలని,క్రీడలతో శారీరక దృఢత్వం,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. అతిత్వరలో నాగర్ కర్నూల్ లో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తామని క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున తనవంతు సహకారం ఉంటుందని,నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రాన్ని క్రీడల కేంద్రంగా అభివృద్ధి చేయాలనేలక్ష్యంతో ముందుకుసాగుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,మాజీ కౌన్సిలర్స్ ,నాయకులు పాల్గొన్నారు.



# నిలిచిపోయిన పెద్ద మునగాల చేడు, ఇస్రం పల్లి రాకపోకలు

**రోడ్డును మూసివేసిన రైతు**

**గతంలో ప్రజావానిలో ఫిర్యాదు**

**పట్టించుకోని అడ్డాకుల, కౌకుంట్ల తహసీల్దార్‌లు**

**అడ్డాకుల. డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి )**

ఒక రైతు చేసిన పనికి మండల పరిధిలోని పెద్ద మునగాల చెడు గ్రామం నుండి కౌకుంట్ల మండలంలోని ఇసురంపల్లి గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. తాతల కాలం నుండి పెద్ద మునగాలచేడు గ్రామం నుండి ఇస్రం పల్లి గ్రామానికి నక్ష బాటలో చూపిన విధంగా బండ్లబాట, కాళీ బాటలు ఉన్నాయి. అదేవిధంగా అడ్డాకుల, రాచాల, కన్మనూరు గ్రామాలకు సైతం నక్షబాటులో చూపిన విధంగా రోడ్లు ఉన్నాయి. ప్రస్తుతం వివిధ గ్రామాలకు రాకపోకలు ఈ రోడ్ల గుండా కొనసాగుతున్నాయి. గత సంవత్సరం మునగాలచేడు గ్రామానికి చెందిన నాగిరెడ్డి ఈ బాట నా పట్టా పొలంలో ఉందని రోడ్డుని మూసివేసి అందులో వ్యవసాయం చేస్తున్నాడు. అప్పటినుండి నేటి వరకు రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇస్రంపల్లి గ్రామం నుండి పెద్ద మునగాల చేడు గ్రామానికి కిలోమీటర్ న్నర, అడ్డాకులకు మూడు కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండేది. ప్రస్తుతం ఈ రోడ్డు మూసివేయడంతో ఇస్రంపల్లి ప్రజలు అడ్డాకుల పెద్దమనగాలచేడు గ్రామాలకు రావాలంటే రాచాల, పొన్నకల్ జాతీయ రహదారి గుండా 14 కిలోమీటర్లు రావాలి. 1999 - 2000 సంవత్సరంలో పెద్ద మునగాలచేడు గ్రామం నుండి ఇశ్రంపల్లికి రెండు లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో



మట్టి రోడ్డు వేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇస్రంపల్లి నుండి పెద్ద మునగాలచేడు గ్రామం మధ్యలో ఉన్న పెద్దవాగులో బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. ఈ విషయం గురించి మే 12 2025 నాడు రఘు అనే వ్యక్తి, జూన్ 16, 2025 నాడు పెదమునగలచేడు గ్రామస్తులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంక్వయిరీ చేసి సమస్య పరిష్కరించాలని కౌకుంట్ల, అడ్డాకుల తహసిల్దార్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఇంతవరకు రెండు మండలాలకు చెందిన తహసిల్దార్లు ఈ సమస్యకు పరిష్కారం చూపెట్టలేదు. ఎంతోమందికి ఉపయోగపడే రోడ్డును పునరుద్ధరించాలని ఇస్రంపల్లి పెద్ద మునగాలచేడు గ్రామస్తులు కోరుతున్నారు.

**నా భూమిలో రోడ్డు ఉంది.... దానిని మూసివేస్తా**
**భగవంతు రెడ్డి, రైతు. పెద్ద మునగాలచేడు.**



ఇస్రంపల్లి, పెద్ద మునగాల చేడు రోడ్డును అధికారులు పునరుద్ధరించకపోతే అడ్డాకుల, పెద్ద మునగాలచేడు రోడ్డు నా పట్టా భూమిలో ఉంది. జెసిబి తో రోడ్డును తవ్వి అడ్డాకులకు రాకపోకలు నిలిచేలా చేస్తానని పెద్ద మునగాల చేడు గ్రామానికి చెందిన రైతు భగవంతు రెడ్డి హెచ్చరించారు. తాత ముత్తాతల నుండి నడుస్తున్న ఇస్రంపల్లి రోడ్డును ఎలా బంద్ చేయిస్తారని ప్రశ్నించారు. రెండు గ్రామాలకు చెందిన రోడ్డును త్వరలో అధికారులు పునరుద్ధరించాలని కోరారు.

**తాత, ముత్తాతల నుండి నడిచిన రోడ్డు. ఎలా బంద్ చేయిస్తారు..........**

మేము పుట్టకముందు మా తాత ముత్తాతల నుండి మొన్నటి వరకు రెండు గ్రామాలకు ఈ రోడ్డు గుండా రవాణా సౌకర్యం ఉండేది. ఒక రైతు తన స్వార్థం కొరకు రోడ్డు బందు చేయించడం ఎంతవరకు న్యాయం. నక్షబాటలో చూపిన విధంగా ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెనకటికి రోడ్లు ఉండేవి. అలాంటి రోడ్డును మూసి వేయడం సమంజసం కాదు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి రోడ్డును పునరుద్ధరించాలి.

గొల్ల కృష్ణయ్య, సర్పంచ్. ఇస్రంపల్లి.

# కూచిపూడి నృత్యంలో.. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నమోదు

- 4068 కళాకారులు గచ్చిబౌలిలో పాల్గొన్న వైనం
- కూచిపూడి బృందంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు కూతురు బేబీసహస్ర





**నాగర్ కర్నూల్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి కళ వైభవం -2 పేరిట శనివారం నిర్వహించిన ప్రదర్శనలు తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాలకు చెందిన కూచిపూడి కళాకారులు4608 పాల్గొని 40 నిమిషాల పాటు నృత్యం చేస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నమోదు చేశారు. తద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి స్వప్నిల్ ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 2023లో ఈ సమస్త ఆధ్వర్యంలో గిన్నిస్ రికార్డు నమోదు చేయగా ఈ సంవత్సరం సమస్తగిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నమోదు చేయడం అభినందనీయమని ప్రతినిధి పేర్కొన్నారు. కాగా అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కూతురు బేబీసహస్ర ఉండడం అభినందనీయమని అచ్చంపేట ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా మంత్రి వాకిటి శ్రీహరి కార్పొరేషన్ చైర్మన్లు శివసేనారెడ్డి కల్వ సుజాత గుప్తా పాల్గొన్నారు.ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి నేటికి సరిగా 139 ఏళ్లు పూర్తయింది**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బచ్చులకూర బాలరాజు**

**కొల్లాపూర్ డిసెంబరు 28 ప్రజా జ్యోతి**

మున్సిపల్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ చివరస్త దగ్గర ఉన్న కాంగ్రెస్ పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు బచలకూర బాలరాజు ఎగరవేసి భారీ కేకు కట్ చేసి పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు తో పాలుపంచుకున్నారు కాంగ్రెస్ పార్టీ పుట్టినరోజు సందర్భంగా మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఆవిర్భంచి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసిన పార్టీ నేతలు నేటికి సరిగ్గా 139 ఏళ్లు పూర్తయింది1885 డిసెంబర్ 28న కాంగ్రెస్ ఆవిర్భవించిన విషయం తెలిసిందే తదనంతరం స్వాత్రంత్ర్యం రావడంఆ తర్వాత రాజకీయ పార్టీగా ఆవిర్భవించడంస్వాతంత్ర్యం సాధించిన పార్టీగా అధికారంలోకి రావడంఇసుదీర్ఘకాలం భారత దేశాన్ని పరిపాలించడం లాంటి పరిణామాలు చోట చేసుకున్నాయిఇలా కాంగ్రెస్ పార్టీ అంచెలంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా బలమైన కేడర్ ఉన్న పార్టీగా కాంగ్రెస్ నిలిచింది ప్రస్తుతం మల్లికార్జున కార్గే ఆ పార్టీకి సారధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో



ఉన్నది.1991-1996.2024. ఏప్రిల్ నాటికి మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న సారాధ్యంలో కాంగ్రెస్ పార్టీ విజయాలు కర్ణాటక తెలంగాణ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పార్టీ అధికారంలో ఉన్నది జార?ండ్ తమిళనాడు రాష్ట్రాలలో అధికార కూటమిలో భాగస్వామిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుంది.కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ఉన్నారు.

# కలర్ కలర్ రంగులతో ముస్తాబవుతు వెలిగిపోతున్న రామాలయ మందిరం



**కొల్లాపూర్ డిసెంబర్ 28 ప్రజాజ్యోతి**

మునిసిపల్ పట్టణ పరిధి పాత బస్టాండ్ దగ్గరలో ఉన్న రామాలయ మందిరము కలర్ కలర్ రంగులతో ముస్తాబవుతూ అవుతూ వెలిగిపోతున్న రామాలయ మందిరము లోపల అందాల శిల్పాలతో కూడిన విగ్రహాలు కలర్ ఫుల్ గుడి పిల్లర్లు పక్కలో రావి చెట్టుకు నిరంతరం పూజలు గుడి గోపురానికి కలర్ లు వేస్తున్న పెయింటర్ బాయ్ గర్భగుడిలో సీతారాముల వారి విగ్రహాలు చూడ చక్కని అందాలతో మెరిసిపోతున్న సీత రాములవారు స్థానిక ప్రజలకు నిరంతరం భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేసే వారికి కోరికలు తీర్చే భగవంతుడు సీతారాముల వారు స్థానిక ప్రజలకు ఉన్న నమ్మకం.




# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న షఫీ అహ్మద్

**అడ్డాకుల డిసెంబర్ 28 ( ప్రజాజ్యోతి )**

కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు, అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన షఫీ అహ్మద్ డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిలతో కలిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.

# పార్టీ జెండా మోసిన కార్యకర్తలకే ప్రాధాన్యం

**-కాంగ్రెస్‌లో గ్రూపులకు తావు లేదు : డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**
**- రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యం**
**-ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం పై ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి విమర్శ**







**మహబూబ్‌నగర్ డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
పార్టీ జెండా మోస్తూ కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటామని, కాంగ్రెస్ పార్టీలో గ్రూపులకు తావు లేదని మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం సమావేశాన్ని ప్రారంభించారు.రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడడమే లక్ష్యంగా అందరూ కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమని, గ్రూపు రాజకీయాలకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. “ఎవరైనా కార్యాలయానికి రావొద్దని కార్యకర్తలను అడ్డుకుంటే, వారి పేర్లను దరఖాస్తుతో ఇవ్వండి ం తగిన చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు. కమిటీ నిర్ణయమే తుది నిర్ణయమని, ఆసక్తి ఉన్న నాయకులపై సర్వే నిర్వహించి ప్రజాదరణ ఆధారంగా టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. సీనియర్ నాయకులు సర్వేలో రెండో స్థానంలో ఉన్నా వారికి అవకాశమివ్వడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పార్టీ జెండా మోసిన వారికి అన్ని విధాల అండగా ఉంటామని మరోమారు హామీ ఇచ్చారు. తరువాత పార్టీ కార్యాలయం నుంచి అశోక్ టాకీస్ చౌరస్తాలోని గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని డీసీసీ అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు.

**ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం**
**ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి విమర్శించారు. వలసలను అరికట్టడం, పేదరికాన్ని తగ్గించడం, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం యూపీఏ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, దాని స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అనుచితమని పేర్కొన్నారు.
టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని, అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేసేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ఈ
కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, దుష్యంత్ రెడ్డి, వినోద్ కుమార్, జహీర్ అఖ్తర్, సురేందర్ రెడ్డి, అమరేందర్ రాజు, సీజీ బెనహర్, సిరాజ్ ఖాద్రీ, వసంత, రాఘవేందర్ రాజు, మినాజ్, శివంత్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలకు అధిరోహించినప్పుడే పాఠశాలకు గుర్తింపు

**-విద్యాభివృద్ధి కోసం తన వంతు సహకారం ఉంటుంది**
**-మంచి స్థాయికి ఎదిగిన వారు పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి**
**-నేషనల్ హైస్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు నిధులు కేటాయిస్తా**
**- పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచల్ల రాజేష్ రెడ్డి**




**నాగర్ కర్నూల్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
సమాజంలో ఒక విద్యార్థి ఉన్నత శిఖరాలకు అధిరోహించినప్పుడే అతను చదివిన పాఠశాలకే గుర్తింపు ఉంటుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచల్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్కర్నూల్ పట్టణంలోని నేషనల్ హై స్కూల్ 1987 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నేషనల్ హై స్కూల్ జాతీయ విద్యా సంఘం ఆధ్వర్యంలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిది సమాజంలో జాతీయ విద్యా సంఘం మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పుట్టపాగ మహేంద్ర నాథ్ గారి సారథ్యంలో ఉపాధ్యాయ బృందం ద్వారా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందన్నారు. ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన నేషనల్ హై స్కూల్ గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. కొత్తగా జాతీయ విద్యా సంఘం ఆధ్వర్యంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను నెలకొల్పుతున్నట్లు విద్యా సంఘం వారు తన దృష్టికి తీసుకు వచ్చారని తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే అన్నారు. విద్యాభివృద్ధికి ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గంలో ప్రథమ ప్రాధాన్యతను ఇస్తున్నానన్నారు. ప్రస్తుతం నేషనల్ హై స్కూల్ విద్యార్థుల కోసం కంప్యూటర్ ల్యాబ్ కు ఐదు లక్షల రూపాయల నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి హామీ ఇచ్చారు. మీలో ఆర్థికంగా ఎదిగిన వారు పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తే నిరుపేద విద్యార్థులకు బాసటగా నిలిచిన వారు అవుతారని ఎమ్మెల్యే అన్నారు. 35 సంవత్సరాల క్రితం వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు నేడు ఒకచోట కలుసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థి జీవితం ఒక మరుపురాని జ్ఞాపకమని ఆ జ్ఞాపకాలను ఇలా కలుసుకొని నెమరు వేసుకోవడం జీవితంలో ఒక గొప్ప వరమన్నారు. ఇలాంటి కలయికల వల్ల స్నేహ భావం పెంపొందుతుంది అన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి నాయకత్వం వహించిన సీనియర్ జర్నలిస్ట్ ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అబ్దుల్లా ఖాన్ మిత్రబృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతకుముందు పాఠశాల ఆవరణలోని మాజీ మంత్రివర్యులు జాతీయ విద్యా సంఘం వ్యవస్థాపకులు పుట్టాపాగ మహేంద్ర నాథ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జాతీయ విద్యా సంఘం కరెస్పాండె అబ్దుల్లా ఖాన్, సభ్యులు రేవల్లి తిరుపతిరెడ్డి,సంతపూరి మురళి, సోమీశెట్టి శ్రీధర్, పాఠశాల రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం




**నర్వ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంతారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో బీజేపీ సర్పంచులు వార్డు సభ్యులకు జరగనున్న సన్మాన కార్యక్రమానికి అందరూ విచ్చేయగలరు అని బిజెపి నర్వ మండల పార్టీ అధ్యక్షులు అజిత సింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా సిద్ధాంత రెడ్డి, పాల్గొని సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యు లకు ఆయన ప్రత్యేకంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలోని బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# సమాజ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే

**విద్యే పిల్లలకు బంగారు బాట: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**
**- వ్యక్తిత్వ వికాసం, సమాజ మార్పు, దేశ నిర్మాణానికి విద్యే పునాది**
**పిఆర్టీయు-టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణలో వ్యాఖ్యలు**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) విద్య అనేది కేవలం ఉపాధి సాధనానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసం, సమాజ మార్పు, దేశ నిర్మాణానికి పునాది అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పిల్లలకు నిజమైన ఆయుధం విద్యేనని, అది వారి జీవితాలను అంధకారం నుంచి వెలుగులోకి తీసుకువచ్చే బంగారు మార్గమని ఆయన పేర్కొన్నారు.
మహబూబ్‌నగర్ నగరంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఆర్టీయు%-%టీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మనం వెనుకబడినవాళ్లు కాదని, చరిత్రలో ఏర్పడిన వ్యవస్థల వల్ల వెనక్కు నెట్టివేయబడ్డామని, ఆ పరిస్థితి నుంచి బయటపడటానికి విద్యే బలమైన సాధనమని చెప్పారు. చదువు ద్వారా పిల్లలు తమ హక్కులను తెలుసుకుని, తమ భవిష్యత్తును తాము నిర్మించుకునే స్థాయికి ఎదగగలరని ఆయన అన్నారు. భవిష్యత్తు భారతదేశాన్ని నిర్మించే బాధ్యత పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల భుజాలపై ఉందని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానవీయ విలువలు, సామాజిక బాధ్యతలను నాటే శక్తి ఉపాధ్యాయులకే ఉందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. పిల్లలను కేవలం శిలలుగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే శిల్పాలుగా మలిచే శక్తి ఉపాధ్యాయుడిదేనని తెలిపారు.
ఒక మంచి ఉపాధ్యాయుడు బోధనతో పాటు తన ప్రవర్తన, విలువలతో విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, ఉపాధ్యాయులను గౌరవించే సమాజమే అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులను బలోపేతం చేసినప్పుడే విద్యా వ్యవస్థ పటిష్టమవుతుందని తెలిపారు.విద్యా బలోపేతానికి ప్రభుత్వం చేస్తున్న చర్యలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో సహకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పాఠశాల %-% ఉపాధ్యాయుడు %-% తల్లిదండ్రులు కలిసి పనిచేసినప్పుడే విద్యార్థుల్లో సంపూర్ణ వికాసం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో పిఆర్టీయు-టీఎస్ జిల్లా అధ్యక్షులు మధన్ మోహన్ యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షులు గట్టు వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి, రఘురామి రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రేవతి, నాయకులు వంశీలత, రజిత, ధనలక్ష్మి, సుజాతమ్మ, కొప్పోలు యాదయ్య, సదాశివుడు, ఎల్లయ్య, సురేష్ రెడ్డి, సత్యనారాయణ, అశ్విని శేఖర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# చిన్నంబావిలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్బావ దినోత్సవం

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జూపల్లి అరుణ్ భారీగా మోటార్ సైకిల్ ర్యాలీ**





**చిన్నంబావి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద దగడ గ్రామం నుంచి మండల కేంద్రం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి పార్టీ పట్ల తమ సంఘీభావాన్ని చాటుకున్నారు.ర్యాలీ అనంతరం వాల్మీకి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎన్నికైన సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న డా. బీఆర్ అంబేద్కర్, జ్యోతిబా పూలే విగ్రహాలకు జూపల్లి అరుణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.జూపల్లి అరుణ్ ప్రసంగం ఈ సందర్భంగా జూపల్లి అరుణ్.మాట్లాడుతూ.ప్ర జాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలతో 141 సంవత్సరాలుగా దేశానికి సేవలందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం.చేశారు.1885లో , దాదాభాయ్ నౌరోజీ వంటి మహానేతలతో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని, డబ్ల్యూ.సి. బెనర్జీ తొలి అధ్యక్షుడిగా.ఎన్నికయ్యారని గుర్తు చేశారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, సామాన్యుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాలు చరిత్రలో.నిలిచిపోయాయని.తెలిపారు.మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ సహా అనేక మంది నాయకులు అహింస మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని,స్వాతంత్ర్యం అనంతరం కుల, మత, భాషా భేదాలను అధిగమించి గొప్ప రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే భారతదేశం, భారతదేశం అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు.భారీగా పాల్గొన్న శ్రేణులుకాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండల కేంద్రంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాల్మీకి విగ్రహ సమీపంలో కేక్ కట్ కార్యక్రమం.నిర్వహించగా, యువ నాయకుడు జూపల్లి అరుణ్‌కు కేక్ తినిపించేందుకు కార్యకర్తలు పోటీపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు కృష్ణ ప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి, బాలు యాదవ్, మాజీ సర్పంచ్ పల్లె మదిలేటే కాటా రెడ్డి, పెద్దమారూర్ సర్పంచ్ జయమ్మ, లక్ష్మయ్య ఉపసర్పంచ్ నరేష్ యాదవ్ కొప్పునూరు సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, కత్తి జానీ, పరమాళ్ల సంజీవ తేజ రెడ్డి, చెల్లెపాడు గంగారి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ కే చంద్రయ్య హనుమంతు రావు మూలే రామకృష్ణ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన చట్టాన్ని తక్షణమే కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

**-పేదల నడ్డి విరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర.**
**-గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ**
**-పేరు మార్చడం సిగ్గుచేటు**
**-వికసిత్ భారత్ జి రామ్ జి బిల్లును రద్దు చేయాలి**
**-బి శివ వర్మ సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి**

**కొల్లాపూర్ డిసెంబర్ 28 ప్రజాజ్యోతి**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దుచేసి పేదల పొట్ట గొట్టే చట్టాన్ని నిరసిస్తూ పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం అనంతరం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధంసిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి శివ వర్మమాట్లాడుతూ.స్వతంత్ర సమరయోధుడు ఉప్పు సత్యాగ్రహ నేత కుల మతాలకతీతంగా తన ఊపిరిపోయంత వరకు ప్రజల కోసమే పనిచేసిన మహానుభావుడు అడుగుజాడల్లో నడవవలసిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆయన ఆనవాల్లు లేకుండా చేస్తున్నాయనివారు ఆవేదన వ్యక్తం చేశారు

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి నిధులు ఎగ్గొడ్డానికే కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నింది అందులో భాగంగానే ఆ మహాత్ముని పేరు తొలగించి వికజిత్ భారత్ జి రామ్ జి కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందని, ఆ మహాత్మా గాంధీ ఏం తప్పు చేశాడని పేరు మారుస్తున్నారనివారు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలంతా చేయడానికి పని లేక, తినడానికి తిండి లేక సొంత ఊర్లు ఖాళీ చేసి వలసలు వెళ్లే పరిస్థితి దాపు రించిందని అటువంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి దొరుకుతుంది అని సంత ృప్తిపడేలోపే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే కూలీలకు పనులు లేకుండా పస్తులు ఉండే పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుందని ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలకు పనిముట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కొత్త చట్టంలో పేర్కొనడం సిగ్గుచేటు అన్నారు.పాత చట్టంలో పనులు నిర?యించే అధికారం గ్రామ సభలకు ఉండేదని కొత్త చట్టంలో నేషనల్ రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ స్టాక్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిర?యిస్తుందని తద్వారా గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనులు కాకుండా కేంద్రం ఇష్టానుసారం పనులు కేటాయించే అవకాశం ఉందన్నారు గత చట్టంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే కొత్త చట్టంలో కేవలం 60 శాతం మాత్రమే నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా 40% నిధుల భారం కానుంది అన్నారు.

ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిస్తుందన్నారు

ఓడదాటకముందు ఓడ మల్లన్న ఓడ దాటిన తర్వాత బోడి మల్లన్న చందంగా ప్రభుత్వం తయారయిందని కొత్త ఉపాధి పరిస్థితి దేవుడేరుగని కూలీలు ఉపాధి ఎగ్గొట్టేందుకే పేరు మార్పు అని నిధులు నిలుపుదల చేయుటకు ఈ కుట్ర అని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలను బతకనివ్వండి అని అర్ధాకలి కి గురి చేయొద్దని వారు పేర్కొన్నారు.ఉపాధి హామీ చట్టం తేవడం కోసం 2004 సంవత్సరంలో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై వామపక్ష పార్టీల ఎంపీలు ఒత్తిడి తీసుకువచ్చి మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకురావడం జరిగిందని బిజెపి ప్రభుత్వం పేరు మార్చిన జిరాంజీ ఆనాడు పార్లమెంటులో ఈ చట్టాన్ని వ్యతిరేకించాడని వారు తెలిపారు

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ%శీ% తక్షణమే స్పందించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండి సలీం, బత్తిని రాజు, నేనావత్ బాలు నాయక్, ముక్కిడి గుండం మాజీ ఉపసర్పంచ్ చంద్రనాయక్, నాయకులు సంజు, సాయి కుమార్, కార్తీక్, రాజేష్, శివ శంకర్, రాముడు, వెంకటస్వామి, ఎల్లయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.




## ఫ్లెక్సీ పంచాయతీ పై టిఆర్ఎస్ కాంగ్రెస్ వర్గీల మధ్య తీవ్ర ఉద్రిక్తత



**కొల్లాపూర్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి**

రామాపూర్ గ్రామంలో రచ్చబండ వద్ద ఏర్పాటు చేసిన హోల్డింగ్ ఫ్లెక్సీ పంచాయతీ పై బీఆర్ఎస్ కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఆదివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది ఆలయ ధర్మకర్త ఏర్పాటు చేసిన హోల్డింగ్ ఫ్లెక్సీని తొలగించాలంటూ కాంగ్రెస్ నాయకులు పట్టుబట్టగా బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా వ్యతిరేకించడంతో పరిస్థితి ఘర్షణకు దారితీసింది గ్రామంలోని బస్టాండ్ సమీపంలో సుమారు రెండు గంటల పాటు ఇరువర్గాల మధ్య వాగ్వివాదం కొనసాగింది దీంతో గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంది సమాచారం అందుకున్న పెంట్లవెల్లి ఎస్ఐ రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్ జోక్యంతో ఇరువర్గాలు శాంతించాయి ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది కొల్లాపూర్ మండలం రామాపూర్‌లో బస్టాండ్ సమీపంలో టీడీపీ కాంగ్రెస్ పార్టీలకు చెందిన రచ్చకట్టలు గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నాయిరైతులు గ్రామస్తులు ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు వీటిపై విశ్రాంతి తీసుకునేందుకు ఉపయోగించుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు అయితే కాంగ్రెస్ పార్టీ రచ్చకట్టకు కలుపుకొని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆలయ ధర్మకర్త నిరంజన్ గౌడ్ దంపతుల ఫోటోతో పాటు దేవుళ్ల చిత్రాలతో హోల్డింగ్ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని, దీనిని వెంటనే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన సమయంలో ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయకుండా ఇప్పుడు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఫ్లెక్సీ ఆలయ ధర్మకర్తదేనని, పార్టీకి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రచ్చకట్ట వద్ద కాంగ్రెస్ జెండా దిమ్మె నిర్మించుకునేందుకు అనుమతించాలని, ఫ్లెక్సీని తప్పనిసరిగా తొలగించాలని కాంగ్రెస్ నాయకులు పట్టుబట్టారు ఈ క్రమంలో ఇరు పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది పోలీసులు నచ్చజెప్పినా ఇరువర్గాలు వినకపోవడంతో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రంగప్రవేశం చేసి పరిస్థితిని సమీక్షించారు. ఇరుపార్టీలకు గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని, ఈ విషయాన్ని పై అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి తగిన నిర?యం తీసుకుంటామని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్:డిసెంబర్ 28ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 141సంవత్సరాలు పూర్తి ఐన సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో పాత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్టీ కార్యాలయంలో స్థలంలో ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్బంగాఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటివరకు ప్రజాస్వామ్యవిలువలు,సామాజిక న్యాయం,పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని,ప్రజలకు,ఆశయాలకు,ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తూ దేశ,రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు,అభిమానులు,పార్టీకి కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

